'ఉపాధి'లో అవకతవకలు



ఎంపీడీఓకు వినతిపత్రం ఇస్తున్న గ్రామస్తులు

చిట్యాల : మండలంలోని నవాబుపేట గ్రామంలో చేపట్టిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులలో అవకతవకలు జరుగుతున్నాయని పలువురు గ్రామస్తులు ఎంపీడీఓ జయశ్రీకి బుధవారం ఫిర్యాదు చేశారు. గ్రామంలో పనికి రాకున్న హాజరు వేసి డబ్బులు వచ్చేలా చేస్తున్నారని వారు పేర్కొన్నారు. సమగ్ర విచారణ చేపట్టాలని గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. గ్రామస్తులు రాము, శ్రీనివాస్, సాంబయ్య, రాజ్‌కుమార్, దేవేందర్, రాము, రమణ కుమార్ ఉన్నారు.

శిక్షణ శిబిరాలను వినియోగించుకోవాలి

కాటారం: వేసవి కాలంలో జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న క్రీడా ఉచిత శిక్షణ శిబిరాలను బాలబాలికలు వినియోగించుకోవాలని యువజన, క్రీడల శాఖ జిల్లా అధికారి రఘు కోరారు. మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలుర కళాశాల ఆవరణలో నిర్వహిస్తున్న ఉచిత ఖోఖో శిక్షణ శిబిరాన్ని ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డీవైఎస్‌ఓ మాట్లాడుతూ 14 సంవత్సరాలలోపు బాలబాలికలు వేసవి సెలవులను వృథా చేసుకోకుండా క్రీడల పట్ల ఆసక్తి చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోచ్‌లు సృజన్, అశోక్, పీఈటీలు సురేశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వాలీబాల్ శిక్షణ శిబిరం ప్రారంభం

కాటారం(మహదేవపూర్): జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ హై స్కూల్ ఆవరణలో బుధవారం వాలీబాల్ వేసవి ఉచిత శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. మోటం వెంకటేశ్వర్లు, గోగన్న, సిరిపురం శ్రీనివాస్, ఇబ్రహీం, శేఖర్ పాల్గొన్నారు.

అసెంబ్లీ ఎన్నికల గెలుపును స్ఫూర్తిగా తీసుకోవాలి

కాటారం: అసెంబ్లీ ఎన్నికల గెలుపును స్ఫూర్తిగా తీసుకొని పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు శ్రమించి పని చేయాలని సినీ నిర్మాత, కాంగ్రెస్ నాయకుడు బండ్ల గణేశ్ అన్నారు. కాటారం మండలంలోని ధన్వాడలో మంత్రి శ్రీధర్‌బాబు ఇంట్లో కాంగ్రెస్ యువ నాయకుడు దుద్దిళ్ల శ్రీనుబాబుతో కలిసి బండ్ల గణేశ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మండల అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ సమ్మయ్య, చీమల సందీప్, మహేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

భూపాలపల్లి అర్బన్: సీఐటీయూ కార్యాలయంలో..



భూపాలపల్లి రూరల్ : జెండా ఆవిష్కరణలో కార్మికులు



మహాముత్తారం: జెండా ఎగురవేస్తున్న సీఐటీయూ నాయకులు



చిట్యాల: జెండా ఎగురవేస్తున్న సమ్మయ్య



ఘనంగా మే డే వేడుకలు

భూపాలపల్లి అర్బన్ : ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మే డే వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, సీపీఐ, సీపీఎం, తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏరియాలోని యూనియన్ కార్యాయాలు, బొగ్గు గనులు, ప్రధాన కూడళ్ల వద్ద ఆయా సంఘాల నాయకులు జెండాలు ఎగరవేశారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రధాన రహదారిపై భారీ ర్యాలీ నిర్వహించారు. టీబీజీకేఎస్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి బీఆర్‌ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి హాజరయ్యారు.

గుర్రంపేటలో..

భూపాలపల్లి రూరల్ : గుర్రంపేటలో మే డే వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. తాపీ, సెంట్రింగ్, కమ్మరి, కుమ్మరి కార్మికులు గ్రామంలో జెండా ఎగురవేశారు. కార్మిక యూనియన్ సంఘం ఉపాధ్యక్షుడు నార్లపురం రంగయ్య, సావడి స్వామి, దూడపాక సదానందం, దూడపాక నరేష్, తాండ్ర సురేష్, మరాటి సాంబయ్య, నరేష్, ఓదెలు, మధు, దూడపాక రాజయ్య, ప్రేమ పాల్గొన్నారు.

మహాముత్తారంలో..

మహాముత్తారం : ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలకేంద్రంలో బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో జెండా ఎగురవేశారు.



భూపాలపల్లి అర్బన్: ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు



టేకుమట్లలో ..



మల్హర్‌లో..

మినిగూడ్స్ సంఘం మండల అధ్యక్షుడు లింగమల్ల సదువలి, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పోలం చిన్న రాజేందర్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాదారపు మల్లయ్య, హమాలి సంఘం అధ్యక్షుడు ప్రసాద్, పోశయ్య, సమ్మయ్య పాల్గొన్నారు.

చిట్యాలలో..

చిట్యాల : ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని చల్లగరిగ, జూకల్, అందుకుతండా, నైన్‌పాక, ఒడితలతో పాటు పలు గ్రామాల్లో మే డే దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని గోదాం హమాలీ సంఘం, వెంకట్రావుపల్లి గ్రామంలో హమాలి సంఘం నాయకుడు పుల్ల సమ్మయ్య జెండా ఎగురవేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఏవైఏస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య, నాయకులు దొడ్డి కిష్టయ్య, ఎంపీటీసీ దబ్బెట అనిల్, హమాలీ సంఘం కార్మికులు భద్రయ్య, శైలేందర్, మల్లయ్య, ఐలయ్య, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.



కాటారంలో..

రేగొండలో..

రేగొండ(కొత్తపల్లిగోరి) : రేగొండ, కొత్తపల్లిగోరి మండలాల్లో మే డే వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. రేగొండ మండల కేంద్రంలో సీపీఐ మండల కార్యదర్శి పెంట రవి జెండా ఆవిష్కరించారు. సీపీఐ సీనియర్ నాయకులు సమ్మిరెడ్డి, గుంటి చంద్రమౌళి, జిల్లా సహాయ కార్యదర్శి పైళ్ల శాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తపల్లిగోరిలో..

కొత్తపల్లిగోరి మండల కేంద్రంలో హమాలీ సంఘం ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షుడు దొంతుల శ్రీనివాస్ జెండా ఆవిష్కరించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూదనబోయిన ఓంప్రకాష్, తుమ్మనపల్లి ఓమాజీ, రాజు, దేవేందర్, గోపాల్, శ్రీనివాస్, ఐలయ్య, వెంకటేష్, కుమారస్వామి పాల్గొన్నారు.

టేకుమట్లలో..

టేకుమట్ల : మే డే సందర్భంగా మండల కేంద్రంలో తాపీసంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. టౌన్ అధ్యక్షుడు కట్ల సురేష్, మండల అధ్యక్షుడు రామ్‌చందర్, గౌరవ అధ్యక్షుడు నామ్మల స్వామి, జెడ్పీటీసీ పులి తిరుపతి రెడ్డి, ఎంపీటీసీ ఆది సునీత రఘు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోటగిరి సతీష్, వైస్ ఎంపీపీ ఐలయ్య, రాజయ్య పాల్గొన్నారు.



రేగొండ: చిన్నకోడెపాకలో..

కాటారంలో..

కాటారం : ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. జెండా ఎగురవేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. మే డే దినోత్సవాన్ని నిర్వహించుకోవడం సంతోషకరమన్నారు. ఎంపీపీ పంతకాని సమ్మయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు మొగిలి, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్, కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు సందీప్, చిన్నరామన్న, రాజయ్య, రవి, మల్లయ్య, వెంకటస్వామి పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం..

బియ్యం అందజేత

టేకుమట్ల : మండలంలోని దుబ్యాలకు చెందిన సంగి పద్మారావు దశదిన కార్యక్రమం సందర్భంగా అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రవి వర్మ, సాగర్, రాజశేఖర్, విష్ణు, శ్రీచరణ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సన్మానం

కాటారం : పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విలాసాగర్‌కు చెందిన విద్యార్థులను బుధవారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు అందె సత్యనారాయణ ఆధ్వర్యంలో సన్మానించారు. విద్యార్థులకు శాలువాలు కప్పి షీల్డులు అందజేశారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించడం సంతోషకరమని అభినందించారు. పార్టీ మండల అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, గద్దల రమేశ్, దేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడి

మహాముత్తారం : మండలంలోని రెడ్డిపల్లి శివారు అటవీ ప్రాంతంలోని గుడుంబా తయారీ కేంద్రాలపై ఎస్సై మహేందర్‌కుమార్ తన సిబ్బందితో కలిసి బుధవారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 6,600 లీటర్ల చక్కర ద్రావణాన్ని ధ్వంసం చేసి సుమారు 220 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

కార్మికుడి కుటుంబానికి చేయూత

కాటారం : మండల కేంద్రంలోని ఎర్రగుంటపల్లికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు గోనె రాజయ్య ఇటీవల మృతిచెందాడు. దీంతో స్వయంకృషి స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు బుధవారం రాజయ్య కుటుంబాన్ని పరామర్శించారు. నిత్యావసర సరుకులు, బియ్యం, ఇంట్లో కావాల్సిన పరికరాలు ఫ్యాన్, కుర్చీలు అందజేశారు. కొట్టె సతీశ్, మనోహర్, సుమన్, సాయి పాల్గొన్నారు.

మైనర్‌ను వేధించిన కేసులో ఒకరికి జైలు

మల్హర్ : మైనర్‌ను వేధించిన కేసులో ఓ వ్యక్తికి న్యాయస్థానం మూడేళ్ల జైలు శిక్ష విధించినట్లు కొయ్యూరు ఎస్సై వడ్లకొండ నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై తెలిపిన వివరాలు.. వల్లెకుంట పరిధిలోని శాలపల్లికి చెందిన వేల్పుల శ్రీకాంత్ 2018లో ఓ బాలికను వేధింపులకు గురి చేశాడు. బాధితుల ఫిర్యాదు మేరకు నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేశామన్నారు. నేరం నిర్ధారణ కావడంలో బుధవారం భూపాలపల్లి జిల్లా జడ్జి నారాయణబాబు శ్రీకాంత్‌కు మూడేళ్ల జైలు శిక్ష విధించినట్లు ఆయన పేర్కొన్నారు. శిక్షపడే విధంగా విచారించిన అధికారి బి.స్వామి, స్పెషల్ పీపీ విష్ణువర్ధన్‌రావు, కాటారం సీఐ నాగార్జునరావు, కొయ్యూరు ఎస్సై నరేష్, కోర్టు పీసీ రమేష్, ఉమన్ పీసీ వరలక్ష్మిని భూపాలపల్లి ఎస్పీ కిరణ్‌కారే, కాటారం డీఎస్పీ రామోహన్ రెడ్డి అభినందించారు.

చికిత్స పొందుతున్న యువకుడి మృతి

మొగుళ్లపల్లి : చికిత్స పొందుతున్న యువకుడు మృతి చెందిన ఘటన మండలంలోని ముల్కలపల్లిలో బుధవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు, స్థానికుల కథనం మేరకు ముల్కలపల్లికి చెందిన ఓనపాకల రమేష్(33) సోమవారం రాత్రి తన ఆటోతో జమ్మికుంట నుంచి స్వగ్రామానికి బయలుదేరాడు. ఈక్రమంలో మొట్లపల్లి గ్రామ శివారుకు చేరుకొగానే ఆగి ఉన్న ట్రాక్టర్‌ను వెనుక నుంచి ఢీకొట్టి అపస్మారక స్థితికి వెళ్లాడు. స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించారు. కాగా చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందినట్లు గ్రామస్తులు తెలిపారు.

ప్రచార రథం ప్రారంభం

మల్హర్:పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కొయ్యూరులో కాంగ్రెస్ పార్టీ ప్రచార రథాన్ని శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు బుధవారం జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా శ్రీనుబాబు మాట్లాడారు. పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను గెలిపించాలని కోరారు. ఎంపీపీ మల్హల్‌రావు, బడితెల రాజయ్య, రాజిరెడ్డి, కాంత్రి, రాజమ్మ పాల్గొన్నారు.

ఎంపీగా కడియం కావ్యను గెలిపించాలి

● ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

భూపాలపల్లి రూరల్ : ప్రధానిగా రాహుల్ గాంధీ ఎన్నికైతే ప్రజల కష్టాలు తీరుతాయని, చేతి గుర్తుకు ఓటు వేసి ఎంపీగా కడియం కావ్యను గెలిపించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. భూపాలపల్లి మండలంలోని నాగారం, ఆజాంనగర్, పంబాపూర్, గొల్లబుద్ధారం, రాంపూర్, ఆముదాలపల్లి, కమలాపూర్ గ్రామాలల్లో బుధవారం ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించారు. కార్యకర్తలు ఇంటింటికి కాంగ్రెస్ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు సుంకరి రామచంద్రయ్య అధ్యక్షతన ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశాలల్లో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. నాగారం గ్రామానికి చెందిన రాయినవేని కమలాకర్, అందె రామకృష్ణ అనారోగ్యంతో బాధపడుతుండగా ఎమ్మెల్యే వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆజాంనగర్ గ్రామ పార్టీ ఆధ్వర్యంలో పలువురు బీఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ఇప్పనపల్లి అంజయ్య, వావిలాల రమ, కల్లెపల్లి రజిత, కొయ్యల శ్యామల, పుల్యాల రాయమల్లు, కొయ్యల స్వామి, మంచినీళ్ల రాజయ్య ఉన్నారు.



ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే సత్యనారాయణరావు

షార్ట్‌సర్క్యూట్‌తో ధాన్యం, పశుగ్రాసం దగ్ధం

టేకుమట్ల : విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ధాన్యం, పశుగ్రాసం దగ్ధమైన సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని దుబ్యాలలో బుధవారం చోటు చేసుకుంది. బాధిత రైతు సంగి రవి కథనం ప్రకారం.. తనకున్న ఆరు ఎకరాలలో వరి పంట (మేల్, ఫిమేల్) సాగు చేశాడు. బుధవా రం విద్యుత్ వైర్లు గాలికి ఒకదానితో ఒకటి తాకడంతో నిప్పు రవ్వ చెలరేగి ముందుగా పశుగ్రాసం అంటుకుని మంటలు వ్యాప్తించాయని తెలిపారు. మంటల్లో మగ వరి ధాన్యంతో పాటు, రెండు విద్యుత్ మోటార్లు, పైపులు సైతం దగ్ధమయ్యాయని రోదించాడు. స్థానిక ఎంపీటీసీ బిక్కినేని అనిత సంప త్ రావు ఇచ్చిన సమాచారం మేరకు అగ్నిమాపక సిబ్బంది స ంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చా రు. ఈప్రమాదంలో సుమారు రూ.1.50 లక్షలు నష్టపోయిన ట్లు బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు.

గడ్డివాము దగ్ధం

టేకుమట్ల : మండలంలోని గర్మిళ్లపల్లిలో షార్ట్‌సర్క్యూట్‌తో శ్యామల లింగారెడ్డి, నల్లబెల్లి జయపాల్‌కు చెందిన గడ్డివాములు కాలిపోయాయి. స్థానికులు మంటలు ఆర్పివేశారు.

ప్రమాదవశాత్తు ఆయిల్ పామ్‌తోట దగ్ధం

రేగొండ : ప్రమాదవశాత్తు నిప్పంటుకుని ఆయిల్‌పామ్ తోట దగ్ధమైన సంఘటన మండలంలోని రేపాకపల్లి గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. రేపాకపల్లికి చెందిన మెరుగు శేఖర్ రెండు ఎకరాల భూమిలో ఆయిల్‌పామ్ సాగు చేస్తున్నాడు. కాగా మంగళవారం రాత్రి పక్కనే ఉన్న ఓ రైతు తన చేనులో చెత్తకు నిప్పు పెట్టగా మంటలు ఆయిల్ పామ్ తోటకు వ్యాపించాయి. రూ.3 లక్షలకు పైగా నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

మొక్కజొన్న పంట దగ్ధం

కొత్తపల్లిగోరి మండలంలోని జగ్గయ్యపేటలో ప్రమాదవశాత్తు మొక్కజొన్న పంట దగ్ధమైంది. రైతులు కావడి కుమార్, గుజ్జుల శ్రీనివాస్ మొక్కజొన్న పంటలకు మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించగా చేను పూర్తిగా దగ్ధమైందని రైతులు ఆరోపిస్తున్నారు.



కాలిపోయిన ఆయిల్‌పామ్ తోట

బీజేపీతోనే దేశాభివృద్ధి

రేగొండ : బీజేపీతోనే దేశాభివృద్ధి ఆధారపడి ఉందని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కొడవటంచ గ్రామంలో మండల అధ్యక్షుడు దాసరి తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కీర్తిరెడ్డి మాట్లాడుతూ.. దేశ రక్షణ, అభివృద్ధి నరేంద్ర మోదీతోనే సాధ్యమని, మూడో సారి ప్రధానిగా గెలిపించాలని అన్నారు. పార్లమెంట్ కో కన్వీనర్ లింగంపల్లి ప్రసాద్‌రావు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పోలుసాని తిరుపతి రావు, కొత్తపల్లిగోరి మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, నాయకులు గన్‌రెడ్డి లింగారెడ్డి, పులుసు సతీష్, రజినీకాంత్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



చిరు వ్యాపారులను ఓటు అడుగుతున్న కీర్తిరెడ్డి

'అరూరి'ని గెలిపించాలి

భూపాలపల్లి రూరల్: బీజేపీతోనే సబ్బండ వర్గాల అభివృద్ధి సాధ్యమని బీసీ మోర్చాజిల్లా అధ్యక్షుడు దొంగల రాజేందర్ అన్నారు. పార్లమెంట్ ఎన్నిక ప్రచారంలో భాగంగా బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేశ్‌ను గెలిపించాలని కోరుతూ.. సుభాష్ కాలనీలో ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా రాజేందర్ మాట్లాడారు. పది సంవత్సరాల్లో దేశాన్నిఅభివృద్ధిలోకి తీసుకొచ్చిన ఘనత నరేంద్ర మోదీదే అన్నారు. దేశంలో మోదీ అభివృద్ధిని ఇతర దేశాలు కీర్తిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో ఆవుల సంతోష్, తాండ్ర హరీశ్, చెటగొప్పుల అర్జున్, గట్ల శ్రీనివాస్, అనిల్, కార్తిక్, రమేశ్, స్వామి, బండి రాజేందర్ పాల్గొన్నారు.